ఇప్పగూడెం చింతగట్టు జాతరలో సారలమ్మకు మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రాష్ట్ర ప్రజలు పాడి, పంటలతో
సంతోషంగా ఉండాలి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మినీ మేడారాల్లో అమ్మవార్లకు పూజలు

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు/వేలేరు, ఫిబ్రవరి 22 : రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగి పాడి, పంటలతో సంతోషంగా ఉండాలని సమ్మక్క-సారలమ్మను కోరుకున్నట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ఎమ్మెల్యే మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న ఇప్పగూడెం చింతగట్టు సమ్మక్క జాతరతోపాటు, తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద సమ్మక్క జాతరను, చిల్పూరు మండలంలోని ఫత్తేపూర్-గర్లగండతండాలో, వేలేరు మండలం పీచర గ్రామంలోని మినీ మేడారంలో సమ్మక్క జాతరను సందర్శించారు. అమ్మవార్లకు పూజలు చేశారు. ఉత్సవ కమిటీ బాధ్యులు డప్పుచప్పుళ్లతో సారలమ్మ గద్దెల వద్దకు ఎమ్మెల్యేను తీసుకెళ్లారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని దేవాదాయశాఖ అధికారులు, ఉత్సవ కమిటీ బాధ్యులకు ఎమ్మెల్యే సూచించా రు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందేలా వనదేవతలు దీవించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే కడియం తెలిపారు. అమ్మవార్ల దీవెనలతో పీచర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్, ఎంపీటీసీలు, ఇప్పగూడెం చింతగట్టు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు జే శిరీశ్‌రెడ్డి, మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవాదాయశాఖ అధికారులు, ఉత్సవ కమిటీ బాధ్యులు, చిల్పూరులో వైస్ ఎంపీపీ సరిత, భూక్యా సంజీవ, మోహన్, మాజీ సర్పంచులు, బానోత్ రూప్లానాయక్, భూక్యా తులసి, పుట్ట అంజలిదేవీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరు: ఫత్తేపూర్‌లో అమ్మవార్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

బొత్తలపర్రె, బొంతగట్టు నాగారం, అమ్మాపురంలో మొక్కులు చెల్లింపు

తరిగొప్పుల, ఫిబ్రవరి 22: మండలంలోని బొత్తలపర్రె, బొంతగట్టు నాగారంలో సమ్మక్క-సారలమ్మకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. చీరె, సారె, బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తొలుత ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం పూజారులు అమ్మవార్ల గద్దెలు, పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శింపజేశారు. ఎమ్మెల్యే వెంట పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్‌గౌ డ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా జూంలాల్ నాయక్, ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సభావత్ రాజు, ఉపాధ్యక్షుడు నాం శ్రీనివాస్, మండల అధ్యక్షు డు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయకులు కుర్ర మల్లయ్య, ఇరుమల్ల రాజయ్య, భూక్యా రవి, భూస యాదయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వంగ రామరాజు, మూడావత్ సంపత్ నాయక్, ఇరుమల్ల కుమార్ ఉన్నారు.

తరిగొప్పుల సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే పల్లా, అమ్మాపురంలో నిలువెత్తు బంగారం చెల్లిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

అమ్మాపురంలో వన దేవతలకు పూజలు

నర్మెట: మండలంలోని అమ్మాపురం గ్రామంలో సమ్మక్క- సారలమ్మ జాతరను గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ చివరన గోవు వేసిన అడుగు నుంచి నీరు రావడంతో సమ్మక్క-సారలమ్మ మహిమగా ఇక్కడి ప్రజలు అమ్మవార్లను కొలుస్తారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించగా నీటి కొలనును పరిశీలించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నీరేటి సుధాకర్, పిట్టల రాజు, ఎంపీటీసీ కుంటి లక్ష్మి, కుంటి కమలాకర్, కుంటి రమేశ్, కృష్ణంరాజు, సోషల్ మీడియా గ్రామ ఇన్‌చార్జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నర్మెట మండలంలోని వెల్దండ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గణేశ్ యూత్ సభ్యులు ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తి చేయాలని, అమ్మాపురం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని, నాగుల చెరువు మత్తడి వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారిందని, పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని యూత్ సభ్యులు పేర్కొన్నారు. యూత్ అధ్యక్షుడు నీల వెంకటేశ్, భిక్షపతి, సంపత్, మల్లేశం పాల్గొన్నారు.

తల్లుల దీవెనలతో సాగునీరు

వేలేరు : వేలేరు మండలం పీచర గ్రామంలోని మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించారు. తల్లుల దీవెనలతో ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.

కొలువుదీరిన వనదేవతలు

- మినీ మేడారాల్లో భక్తజన సందోహం
- అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్న ప్రజలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 22 : జిల్లాలోని మినీ మేడారాల్లో సమ్మక్క- సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపై కొలువు దీరడంతో వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు తండోప తండాలుగా వస్తున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న ఇప్పగూడెం చింతగట్టుతోపాటు తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద సమ్మక్క జాతర వైభవంగా కొనసాగుతున్నది. గురువారం కోయ పూజారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాదాయశాఖ అధికారులు, డప్పు చప్పుళ్లతో పోలీసుల బందోబస్తు మధ్య సమ్మక్కను గద్దెపైకి తీసుకొచ్చారు. దీంతో జాతర ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. 'సమ్మక్క, సారలమ్మ మమ్ము కాపాడు తల్లీ'అని భక్తుల వేడుకున్నారు. బంగారం నెత్తిన పెట్టుకొని, ఎదురుకోళ్లతో భక్తులు, చీరె, సారె సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఇప్పగూడెం చింతగట్టు జాతరలో సాయంత్రం 6 గంటలకు సమ్మక్కను లింగనబోయిన వెంకటేశ్వర్లు, కుంట మల్లేశం, మందపురం బాష, కోయపూజారి వెంకటేశ్వర్లు, బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఉత్సవ కమిటీ బాధ్యులు శిరీశ్‌రెడ్డి, జాతర మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, ఎంపీటీసీ శైలజా అజయ్‌రెడ్డి, వెంకన్న, రమేశ్, కట్టయ్య, రాజు, సురేశ్, దేవాదాయశాఖ అధికారులు, తాటికొండ జాతరలో కోయ పూజారులు ఆదినారాయణ, ప్రవీన్, విష్ణు, కోరుకొప్పుల మధు, చిరంజీవి, అకిల్, లారా, మనోజ్, రాజయ్య సమ్మక్క తల్లిని గద్దెపైకి తీసుకొచ్చారు.

చిల్పూరు మండలంలో..

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూరు, ఫత్తేపూర్-గార్లగండ తండాలోని సమ్మక్క- సారలమ్మ గద్దెలపై కొలువు దీరడంతో ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గిరిజన పూజారులు లక్క వనం, సమ్మక్కను సాయత్రం డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారిని తీసుకొచ్చారు. పూజల్లో లింగంపల్లి జాతర వైస్ చైర్మన్ రావులపల్లి వెంకటేశ్వర్లు, శ్రీపతిపల్లి చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చిల్పూరు జాతర చైర్మన్ బొల్లం రాజ్‌కుమార్, ఫత్తేపూర్ చైర్మన్ బానోత్ హుస్సేన్‌నాయక్, నాయకులు తీగాల మహేందర్, మల్లారెడ్డి, కంకటి నరేందర్, తుత్తురి రాజు, రంగు హరీశ్, రామ్‌దాసు, లింగంపల్లి జాతర ఈవో చిందం వంశీ, సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి, ఏసీపీ సుందరగిరి శ్రీనివాస్‌రావు, సీఐలు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఎస్సైలు వినయ్‌కుమార్, రఘుపతి, శ్రావన్‌కుమార్, చెన్నకేశవులు, అపరాదపు రాజు పాల్గొన్నారు.

అమ్మాపురంలో..

నర్మెట: మండలంలోని అమ్మాపురం గ్రామంలో సమ్మక్క జాతర ఘనంగా ప్రారంభమైంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై కొలువుదీరారు. గురువారం సమ్మక్క రాకతో ఆ ప్రాంతమంతా సమ్మక్క-సారలమ్మ నామస్మరణతో మార్మోగింది. తొలుత ఆదివాసీ పూజారుల సమక్షంలో కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను వెదురు బొంగులో భద్రపరిచి గద్దెలపైకి తీసుకొచ్చారు. శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్లతో అమ్మవారిని ఆహ్వానించారు. భక్తులు కంకవనంపై నీళ్లు పోసి, ఎత్తుబంగారం(బెల్లం), పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొట్టి వన దేవతల మొక్కులు చెల్లించుకుంటున్నారు.

బచ్చన్నపేట: సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు

మన్‌సాన్‌పల్లిలో..

బచ్చన్నపేట : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో సమ్మక్క- సారలమ్మ జాతరలో భాగంగా గురువారం సమ్మక్క గద్దెకు చేరుకున్నది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సమ్మక్క- సారలమ్మ భక్తుల దర్శనం కోసం గద్దెలకు చేరుకోవడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. అనంతరం బంగారం సమర్పించి, కొబ్బరి కాయలు కొట్టి 'చల్లంగా చూడు సమ్మక్క- సారలమ్మ' అంటూ వేడుకున్నారు. ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జాతర కనులపండువగా కొనసాగుతున్నది. ఈ నెల 23న భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారని, 24న దేవతల వన ప్రవేశం చేస్తారని కమిటీ సభ్యులు గాడిచర్ల కృష్ణమూర్తి, దేశేటి శ్రీశైలం, శ్రీకాంత్, నర్సింహులు, ఉపేందర్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు గీస సందీప్, పంజాల శ్రీధర్, పొన్నం యాదగిరి, జంగిటి కృష్ణ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

చిల్పూరు: లింగంపల్లిలో సమ్మక్కను తీసుకువస్తున్న గిరిజన పూజారులు

స్టేషన్ ఘన్‌పూర్: ఇప్పగూడంలో సమ్మక్కను తీసుకువస్తున్న కోయ పూజారులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రఘునాథపల్లి, ఫిబ్రవరి 22: మండలంలోని కోమాల్ల గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజ న సంఘం సభ్యుడు బొల్లెపల్లి వెంకటస్వామి (శివ) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు, సంఘం సభ్యులు కొయ్యడ రాజు ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.16,800 ఆర్థికసాయం అందజేశారు. బొల్లపల్లి ఎల్లస్వామి, బొల్లపల్లి రాంచందర్, గడ్డం గట్టుమల్లు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి

పోలీసుల అదుపులో యువకుడు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 22: బాలికపై లైంగికదాడికి పాల్పడిన యువకుడిని గురువారం సాయంత్రం బచ్చన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అర్రూర్ గ్రామానికి చెందిన రాజు, ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. రాజు బచ్చన్నపేటలో ఉన్నట్లు సమాచారం తెలుసుకొని అక్కడి నుంచి పోలీసులు వచ్చి పట్టుకున్నారు. అనంతరం బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించి, వలిగొండకు తరలించారు. అక్కడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి విద్యార్థికి 'పెన్' ఉండేలా చూడాలి : డీఈవో రాము

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రాము

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 22: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థికి పెన్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్) ఉండేలా ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులు, సీఆర్పీలు చర్యలు తీసుకోవాలని డీఈవో రాము ఆదేశించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని మండల విద్యావనరులు, భవిత కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మార్సీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో డీఈవో మాట్లాడారు. ఈ నంబర్ జాతీయ స్థాయిలో విద్యార్థికి ఉపయోగపడుతుందని, నంబరు లేని వారికి ఆన్‌లైన్ హాజరు తీసుకోలేమన్నారు. అనంతరం పదో తరగతి పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై నోడల్ అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో నోడల్ అధికారి కొమురయ్య, జిల్లా డీసీఈబీ అధికారులు చంద్రబాన్, రామరాజు, ఎంఆర్‌సీ సిబ్బంది గోరంతల గిరి, సునీత, ప్రవీణ్, రామతులసి, లవన్, జ్యోతి, శ్రీలత, వెంకటేశ్వర్లు, రమేశ్, అజయ్, మాషుక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

ప్రజావేదిక సభలో డీఆర్డీవో మొగులప్ప

పాలకుర్తి, ఫిబ్రవరి 22 : అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని డీఆర్డీవో మొగులప్ప అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈజీఎస్ పనులు పారదర్శకంగా నిర్వహించాలని, అవినీతి, అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాబ్‌కార్డు ఉన్న వారికి పని కల్పించాలన్నారు. మండలంలోని 36 జీపీల్లో 2022 ఏప్రిల్ 31 నుంచి 2023 మార్చి వరకు చేపట్టిన పనులకు ఖర్చు చేసిన నిధుల వివరాలను వివరించినట్లు తెలిపారు.

పాలకుర్తి సభలో మాట్లాడుతున్న డీఆర్డీవో మొగులప్ప

మొత్తం రూ.51,22,747 ఖర్చు చేశారని, కూలీలకు రూ4, 41,43,136 ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రూ.70 లక్షలతో సామాగ్రి కొనుగోలు చేరన్నారు. ఈ నెల 12 నుంచి 21 వరకు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ చేపట్టామని, పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్చలు ఉంటాయన్నారు. ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దని, జాబ్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో కార్డులిచ్చి పనులు చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారులు నాగేశ్వర్‌రావు, సంధ్య, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, జిల్లా అంబుడ్స్‌మెన్ రాజు, స్టేట్ రిసోర్స్ పర్సన్ భద్రునాయక్, ఏపీవో మంజుల పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే కడియం పర్యటన

చిల్పూరు, ఫిబ్రవరి 22 : మండలంలోని పలు గ్రామాల్లో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేడు పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్ గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 11గంటలకు చిల్పూరులో, 11:30 గంటలకు లింగంపల్లిలో, మధ్యాహ్నం 12గంటలకు శ్రీపతిపల్లిలో సమ్మక్క-సారలమ్మను దర్శించుకుంటారని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ చైర్మన్‌లు, ఆలయ చైర్మన్‌లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని రమేశ్‌నాయక్ కోరారు.

జఫర్‌గఢ్ సీహెచ్‌సీ వైద్యాధికారికి చార్జ్ మెమో

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మనోహర్‌కు చార్జ్ మెమో ఇచ్చినట్లు జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జఫర్‌గఢ్ సీహెచ్‌సీలో పల్మోనాలజిస్ట్, డ్యూటీ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ సమయపాలన పాటించడం లేదన్నారు. దవాఖానలో మనోహర్ తక్కువ సమయం మాత్రమే కేటాయిస్తూ, రోగులకు అందుబాటులో లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నెల 21న దవాఖానను ఆకస్మిక తనిఖీ చేసి న సమయంలో మనోహర్ విధులకు గైర్హాజర్ అయ్యారని, జఫర్‌గఢ్ దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు రాకపోవడంతో మనోహర్‌కు చార్జ్ మెమో ఇచ్చినట్లు సుగుణాకర్‌రాజు పేర్కొన్నారు.

'బ్లాక్ డే'ను జయప్రదం చేయాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 22: కేంద్రంతోపాటు, హర్యానా రాష్ట్ర ప్రభుత్వం రైతు శుభకరణ్ సింగ్‌ను హత్య చేసిందని, దీనికి నిరసనగా ఈనెల 23న అఖిలపక్షం ప్రకటించిన బ్లాక్‌డేను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి 21న పంజాబ్‌లోని ఖన్నోరీ సరిహద్దులో శుభకరణ్ సింగ్ అనే రైతును కాల్చి చంపిందని ఆరోపించారు. ఇందుకు నిరసనగా చేపట్టిన బ్లాక్ డేలో రైతులు భారీగా పాల్గొనాలని కోరారు.

మేడారంలో గుండెపోటుతో ఒకరి మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 : మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య(60) గురువారం మేడారంలోని జంపన్నవాగు సమీపంలో గుండెపోటుతో మృతి చెందా డు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురయ్య కుటుంబ సభ్యులతో కలిసి మేడారం సమ్మక్క- సారలమ్మను దర్శించుకునేందుకు వెళ్లాడు. గురువారం వాగు సమీపంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దైవ దర్శనం కోసం వెళ్లి మృతి చెందగా, మృతుడి కు టుంబ సభ్యులు బోరున విలపించారు. కొమురయ్యకు భార్య కనకవ్వ, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

జనగామ, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ): తాము చదువుకున్న పాఠశాలకు 1972-73 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బెంచీలు వితరణ చేశారు. రొండ్ల దామోదర్‌రెడ్డి తన భార్య విజయ, అమ్మ రాధమ్మ, నాన్న మల్లారెడ్డి జ్ఞాపకార్థం 3 బెంచీలతో సహా, రొండ్ల సుహాసిని నాన్న, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీరెడ్డి, తల్లి రుక్మిణీదేవి, తమ్ముడు వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం మరో 3 బెంచీలు, మొత్తం 16డ్యుయల్ డెస్క్ బెంచీలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో 1972-73 బ్యాచ్ అధ్యక్షుడు రొండ్ల దామోదర్‌రెడ్డి, కార్యదర్శి రచ్చ జయకుమార్, ట్రెజరర్ చొల్లేటి రాజులోచన, తమ్మిశెట్టి మల్లికార్జున్, దూలం యాదగిరి, రేణుకుంట కృష్ణ, అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, డాక్టర్ పులిగిల్ల నాగేశ్వరరావు, విజయ కుమారి, కాయితాపురం ఉపేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

బెంచీలు వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

దేవరుప్పుల ఎంపీడీవోగా లక్ష్మీనారాయణ

ఎంపీడీవో లక్ష్మీనారాయణ

దేవరుప్పుల, ఫిబ్రవరి 22: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కే లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్నాళ్లూ ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండడంతో కార్యాలయ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్ ఈ బాధ్యతలను నిర్వర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల్లో భాగంగా వికారాబాద్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణను ప్రభుత్వం ఇక్కడికి బదిలీ చేసింది.

ఉపాధ్యాయులతో విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కస్తూర్బాలో ఘనంగా స్వయంపాలన

తరిగొప్పుల, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాము పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వల్ల వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చంద్రభాను, రామరాజు, స్పెషల్ ఆఫీసర్ రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 22 : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టిఫిన్ చేస్తున్న వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం (బీఆర్‌టీయూ)జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంట కార్మికుల బిల్లులు, వేతనాల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఎంఈవో కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా చేసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు రాక వంట నిర్వహణ చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అప్పులు చేసి విద్యార్థులకు వంట చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం వల్ల వంట కార్మికులు అప్పులపాలు అవుతున్నారని, వెంటనే బిల్లులు, వేతనాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని, లేకపోతే ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు బిర్రు భూలక్ష్మి, ఉపాధ్యక్షులు సువర్ణ, సోమలక్ష్మి, నాగమని, రేణు క, శిరీష, రేణుక, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మడలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

హోమంలో పాల్గొన్న దంపతులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని రజకుల ఆరాధ్య దైవమైన మడలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామానికి చెందిన సుమారు 90కుటుంబాలు ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్నాయి. కొత్తగా నిర్మించిన ఆలయంలో అర్చకులు ఉదయం 11గంటలకు వృషభ లఘ్నమున హోమాలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, కుంభాభిషేకం, దిష్టికుంభం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఐదు రోజులపాటు భక్తి